ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నేడు సామాజిక పరంగా, ఆర్థికంగా టెక్నాలజీ రంగం నిరంతరం నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి చెందినప్పటికీ అనేక సవాళ్లను నిత్యం ఎదుర్కోవాల్సి వస్తుందని జియో టెక్నికల్ కన్సల్టెంట్ ఇంజనీర్ ఐ వి అనిరుధన్ అన్నారు. స్థానిక ఎస్ఆర్‌జిఈసిలో భూగర్భ సాంకేతికత ఎదుర్కునే సవాళ్ళు అంశము పై అవగాహనా సదస్సు ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ(ఐ.జి.ఎస్.) గుంటూరు చాప్టర్, స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఇ.జి.ఎస్. స్టూడెంట్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో ఫేసింగ్ ఛాలెంజస్ టెక్నాలాజికల్ కేస్ స్టడీ అను అంశంపై అతిథోపన్యాస కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రొఫెసర్ ఏ. శ్రీ రామారావు 7వ స్మారక ప్రసంగాన్ని ఐ.జి.ఎస్. గుంటూరు చాప్టర్ వారు తమ కళాశాలలో నిర్వహించడం సంతోషమనీ, కళాశాల వ్యవస్థాపకులు వల్లూరుపల్లి వెంకట

రామ శేషాద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్మారక ప్రసంగాన్ని చేయడానికి చెన్నై నుండి జియో టెక్నికల్ కన్సల్టెంట్ ఇంజనీర్ అనిరుధన్ ఐవి విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనంతరం ఐజిఎస్ గుంటూరు చాప్టర్ సభ్యులు, కళాశాల ఐ.జి.ఎస్. స్టూడెంట్ చాప్టర్ సలహాదారులు, డాక్టర్ వడ్డి ఫణి కుమార్ ఐ.జి.ఎస్. విధి విధానాలను, సివిల్ ఇంజనీరింగ్ రంగంలో చేస్తున్న విశేషం కషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, డైరెక్టర్స్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

రైతుల నుంచి అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-నాగాయలంక : గతంలో పైలట్ ప్రాజెక్ట్‌గా చోడవరం రెవిన్యూ పరిధిలోగల భూములకు రీ సర్వేపై గ్రామసభను బుధవారం నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ అబ్దుల్ రఫీ, సర్వేయర్ రామకృష్ణ, సీనియర్ సహాయకులు జనార్ధనరావు, గ్రామ రెవెన్యూ అధికారి అజయ్, గ్రామ సర్వే యర్ పాల్గొని రైతుల నుండి అర్జీలు స్వీకరించారు.

అవార్డు అందుకుంటున్న త్రివేణి శంకర్

త్రివేణి డైరెక్టర్ నిమ్మగడ్డకు జాతీయస్థాయి అవార్డు

ప్రజాశక్తి - గుడివాడ : త్రివేణి స్కూల్ డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్‌కు ప్రతిష్టాత్మక డాక్టర్ అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డును రాష్ట్ర లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌పిఎల్‌టిఓ) ఆధ్వర్యంలో ఇటీవల అందజేయడం పట్ల బుధవారం స్కూల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల గుంటూరు ఏసీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2024 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయుడు జాతీయ అవార్డును గుడివాడ త్రివేణి స్కూల్ డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్‌కు ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు చేతులు మీదుగా అందజేయడం గొప్ప విషయమని స్కూల్ సిబ్బంది తెలిపారు. విద్యారంగంలో చేస్తున్న సేవలకు ది బెస్ట్ స్కూల్‌గా త్రివేణి స్కూల్ మరింత ముందు స్థానంలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌ల చేతుల మీదుగా విద్యాలయ అకడమిక్ అడ్వైజర్ పోలవరపు షరేన్ అందుకున్నారు.

26న బందరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ సంయుక్త అద్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 26న శనివారం మచిలీపట్నంలోని పోతేపల్లి లో “ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ మెంబర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్”లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్, మచిలీపట్నం ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ మెంబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ ఎ.జితేంద్ర కుమార్ సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, వి బి కె గోల్డ్ కవరింగ్ వర్క్స్, సాగర్ గోల్డ్ కవరింగ్ వర్క్స్, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్, అపోలో ఫార్మసీ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.8,వేల నుండి రూ.20 వేల- వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 99664 89796 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల కోడూరు మండలం నక్క వాణి దారి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పచ్చ విజయ బాబు కుమారుడు లోకేష్ అవనిగడ్డలోని ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు రూ 50 వేల ఆర్థిక సహాయం సిఐ యువకుమార్ చేతుల మీదుగా లోకేష్ తండ్రి విజయ బాబుకు బుధవారం అందజేశారు. అనంతరం సిఐ మాట్లా డుతూ విద్యా ర్థుల్లో సేవా భావం స్ఫూర్తిదాయకం అన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిపిఎం గ్రామ కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, వత్సవాయి : మండలంలోని అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు గ్రామాల్లో సిపిఎం గ్రామ మహాసభలు షేక్ జాన్ సాహెబ్, నాచుబోయిన పద్మ అధ్యక్షతన జరిగాయి. అనుమంచిపల్లి గ్రామంలో మహాసభ ఐదు తీర్మానాలు చేసింది. గ్రామంలోని ఎస్సీ మాల, బీసీ, ఓసి లకు సంబంధించిన స్మశాన వాటికలో పెరిగిన కంప చెట్లను తొలగించాలని, ప్రహరీ, నీటి సౌకర్యం కల్పించాలని, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు డ్రైనేజీ కాల్వలు తీయడం, అనుమంచిపల్లి - రామచంద్రుని పేట, గరికపాడు - తక్కెళ్లపాడు రోడ్డును నిర్మించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు గ్రామ శాఖ సిపిఎం కార్య దర్శులుగా దాసరాజు అబ్బాస్, నాచుబోయిన పద్మను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాములమ్మ, ఎన్ మౌనిక, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో గ్రామ ఒకటవ శాఖ మహాసభలో పెంటి కోటేశ్వరావును కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరాం

గ్రామాభివృద్ధే లక్ష్యం : ఎంఎల్ఎ శ్రీరాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ముందుకు సాగుతుందని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. పట్టణంలోని తాతయ్య నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాలకు రూ.17 కోట్లు నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు తెలిపారు. నాలుగు మండలాల్లో 40 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 10 కిలోమీటర్లు డ్రైన్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి కల్లా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 26 నుంచి తెదేపా సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు ముఖ్యంగా సహజ మరణానికి కూడా రూ.5 లక్షలు వర్తించేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

జ్యూట్ బ్యాగ్ మిషన్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుత్ రాజు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ సంచుల తయారీలో జ్యూట్ బ్యాగ్ కుట్టే మిషన్లను నవాబుపేట గ్రామంలో శిక్షణ పొందిన షెడ్యూల్ కులాల మహిళలకు అందజేశారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ట్రైనర్ డాక్టర్.యర్రంరెడ్డి గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకొనడానికి మంచి పునాదిని ప్రాథమిక దశలోనే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వి.వరప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ బి.సైదా, ఉపాధ్యాయులు టి.సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాలను వినియోగించాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రతి గ్రామపంచాయతీలో చెత్త సంపద కేంద్రాల ను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డీపీఓ పి. లావణ్య కుమారి అన్నారు.. నందిగామ డివిజన్ లోని ఏడు మండలాల గ్రామ పంచాయితీ గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ ఫైవ్ కార్యదర్శుల తో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ వారీగా ఇంటి పన్నుల వసూళ్లను ఆరా తీశారు. వసూళ్లు తగ్గిన పంచాయతీ కార్యదర్శులను మందలించారు. వాటర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ ఎలా జరుగుతుంది అడిగి తెలుసుకున్నారు. గుర్తించబడిన చెత్త కుప్పల ను తీస్తున్నారా లేదా శానిటేషన్ పై పూర్తిస్థాయిలో నిర్వహించాలని పేర్కొన్నారు. 25- 26 సంవత్సరానికి గాను ఇంటి పన్నుల డిమాండ్లు సిద్ధం చేసి పన్నులు వసూలు చేసి మొదలు పెట్టాలి అన్నారు. బీసీలకు సంబంధించి విశ్వకర్మ చేతివత్తుల పనిముట్లకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముందుగా పరిటాల సంపద కేంద్రాన్ని డిపిఓ డిఎల్పిఓ ఇతర అధికారులతో సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి. ఎల్. పి. ఓ ఎం. ప్రసాద్, కంచికిచర్ల బి ఓ ఆర్ డి శ్రీనివాస్, కార్యదర్శి బ్రహ్మం, మిగిలిన మండలాలు విఓ ఆర్ డి లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొర్లమండలో గ్రామసభ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కొర్లమండ గ్రామంలో బుధవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులకు సంబంధించిన భూములు గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో వెలువడిన వివిధ రకాల అవకతవకలను సరి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ సర్వే భూ సమస్యల గ్రామ సభలో తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వారి భూములు రీ సర్వేలో ఏమైనా తప్పులు దొర్లితే వాటికి సంబంధించిన దరఖాస్తులను పెట్టుకోవాలని ప్రతి ఒక్క సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామసభలో పాల్గొని రైతుల ఫిర్యాదులను సేకరించి వాటిని ఒక రికార్డులు పొందుపరిచి ఎప్పటికప్పుడు ఆ సమస్యలపై వివరణ ఆమెకు తెలియజేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ గ్రామ సభలో మొత్తం 47 అర్జీలు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి డిప్యూటీ తహశీల్దార్ విజయభాస్కర్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.సుజాత మండల సర్వే శంకర్రావు గ్రామ సర్వేర్లు విఆర్ఒలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ కె.మాధురి

వక్ఫ్ బిల్లుపై కేంద్రం పునరాలోచించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే వక్ఫ్‌బోర్డు బిల్లుపై పునరాలోచించాలని, లేనిపక్షంలో దేశంలో మరోసారి ఎన్‌ఆర్సీ స్థాయి పోరాటం తప్పదని రాష్ట్ర ఆహలే సున్నతుల్ జమాత్ సభ్యులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ అహలె సున్నతుల్ జమాత్ పెద్దలు వక్ఫ్‌బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లిం సమాజాలు నిరసన తెలుపుతున్నారు. అందులో భాగంగా రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానాలో బుధవారం సున్ని కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సున్ని జమాత్‌కు చెందిన ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లును అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ కి చెందిన ముఫ్తీ సుల్తాన్ రాజా, అజ్మీర్ నుంచి విచ్చేసిన సూఫీ అజ్మీరే సాజిద్ హుస్సేన్, జంషద్ పూర్ టాటాకు చెందిన ముఫ్తీ సలాహుద్దీన్, షాహిద్ రజా, బిలాల్ నాసిక్, రాష్ట్ర ఆలేస్ సున్నతులు జమాత్ కన్వీనర్ గౌహార్ ఆలం, అహలే సున్నతుల్ జమాత్ బోర్డు కో కన్వీనర్, ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా, ముక్తి సమివుజమా, నయీమ్ అక్తర్, అప్సర్జమా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లిం మతగురువులు ముతవల్లీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆహలే సున్నతుల్ జమాత్ సభ్యులు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : విదేశాల్లో పిల్లలు ఉన్న తల్లి దండ్రులు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తం ఉండాలని సిఐ గిరిబాబు విజ్ఞప్తి చేశారు. తిరువూరు పోలీస్ స్టేషన్‌లో విదేశాల్లో పిల్లలున్న తల్లిదండ్రుల సమావేశం బుధవారం నిర్వహించారు. విదేశాల్లో ఉన్న మీపిల్లలు కేసుల్లో ఉన్నారని కొంతమంది నేరగాళ్లు తల్లిదండ్రులకు ఫోన్‌చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ వారి అకౌంట్‌లో ఎక్కువ మొత్తంలో డబ్బులు వేయించుకుంటున్న ఘటనలు సిఐ వివరించారు. అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగి ఎక్కువ మొత్తంలో డబ్బులు అడుగుతున్నారని ఎవరైనా ఫోన్‌చేసి అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ పేర్కొన్నారు.

మహరాజ శ్రీ గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు

ఐ. ఎ. నెం 1/2023 ఇన్ ఓ. యస్. నెం.73/2019

బిట్వీన్

గరిడె వీరబద్రం ..వాది

మరియు

1)గరిడెఏ చెన్నంశెట్టి మణి
2)గరిడెఏ రౌతు రమాదేవి
3)గరిడె రాంప్రసాద్
4)గరిడె రామకృష్ణ
5)నిలం నాగమణి
6)వెంపంటి బాబు ...ప్రతివాదులు

To

గరిడె ఏ చెన్నంశెట్టి మణి, భర్త:రాందాస్, తండ్రి:లేట్ సత్యం, వయస్సు 44స॥హజ్ హెూల్డ్, నివాసము:గంపలగూడెము గ్రామము, తిరువూరు మండలము, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

నోటీసు

పైన పేర్కొన్నటు వంటి మీరు ప్రతివాది గా వున్న పైన తెల్పిన O. S. నందు మీరు ఉద్దేశ పూర్వకంగా కోర్టు నోటీసులు తీసుకొనుట లేదు. కావున కోర్టు వారి అమమతితో ఇట్టి నోటిస్ ఇవ్వనైనది. ఇట్టి O. S. యొక్క వాయిదా ది 25-11-2024 న ఉదయం గం॥ 10-30 ని॥ల కు పై కోర్టు లో మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు కావల్సిందిగా తెలియపరచనైనది. లేనిచో మీ తరపున వాదనలు లేనట్టుగా భావించబడును .

(కోర్టువారి అనుమతి తో)

sd/-

జి.మోజెస్ క్రిష్టపర్,
ఆవుల అనురాధా,
న్యాయవాదులు, ఖమ్మం.
సెల్ 9849128958

పట్టపగలే చోరీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని రెడ్డినాయక్ తండా గ్రామంలో పట్టపగలే దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన గుగులోతు వెంకయ్య తన భార్యతో కలిసి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. ఈనెల 22వ తేదీ ఉదయం ఎప్పటిలాగే ఇరువురు పొలానికి వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని మధ్యాహ్న సమయంలో గుర్తుతెలియని దుండగులు కిచెన్ తాళాన్ని పగలగొట్టి కిచెన్‌లోని ఫ్రిజ్‌పైన ఉన్న బీరువా ఇంటి తాళంతో ఇంట్లోకి చొరబడ్డారు. అనంతరం బీరువాలోని మూడు ఉంగరాలు, ఒక చెవి చుట్లు, ఒక జత బుట్టల జోళ్ళు సుమారు 40 గ్రాముల బంగారం 50వేలు నగదు 3,75,000 విలువ గల ఐదు ప్రామీశరి నోట్లను దొంగలించారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఇంటి యజమానులు ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. దీంతో బాధితులు చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిరాయదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ సూర్య శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి శిక్షణ అవసరం

ప్రజాశక్తి - వత్సవాయి : మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే శిక్షణ కార్యక్రమాలు అవసరమని చింత వెంకటేశ్వరావు అన్నారు. మండలంలోని నవాబ్ పేట గ్రామంలో డాక్టర్ కెఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుత్ రాజు ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ హైదరాబాద్ సౌజన్యంతో జరిగిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ సంచుల తయారీలో భాగంగా జ్యూట్ బ్యాగ్ కుట్టే మిషన్లను శిక్షణ పొందిన షెడ్యూల్ కులాల మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతా వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు మాట్లాడుతూ సంఘటితంగా ఆదాయం పొందాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త రైతుల మహిళలు, గ్రామీణ యువత కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు, మహిళలకు చేస్తున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ప్రభావతి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జామా ఆనంద్ రావు, గింజుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ మారుతి నగర్ కు చెందిన పూత బోయిన సూర్యప్రకాశరావు తండ్రి తాతారావుకు చెందిన గొల్లపూడిలోని సర్వే నెంబర్ 553/ 2 లోని కాళీ నివేశ స్థలం డాక్యుమెంట్స్ చల్లపల్లి మండలం మంగళాపురం లో మార్గమధ్యంలో జరిగిన కారు ప్రమాదంలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు,
పూత బోయిన సూర్యప్రకాశరావు
సెల్ నంబర్: 70362 84533

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ విజయవాడ

I.A. No. 1141/2024 IN MA No. 78/2024

పిట్టల కృష్ణ కిషోర్ ... అర్జిదారుడు/ వాది

మరియు

మిత్ర హోండా మరియు మరొకరు ...ప్రతివాదులు

పై తెలిపిన దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు తేదీ 23-9-2024 వారి ఆదేశానుసారం

టూ

మిత్ర హోండా, వారి తరుపు అధీకృత ప్రతినిధి, #32-26-126/11, చుట్టుగుంట,ఏలూరు రోడ్డు, విజయవాడ అను వారు వారి తరుపు న్యాయవాది ద్వారా లేక వారూ స్వయంగా 8-11-2024 తేదిన పై తెలిపిన దావా నందు ఉదయం 10.00 కు తప్పని సరిగా హాజరై వారి సంజాయిషీ దాఖలు చేసుకోగలరు. హాజరు కాని యడల వారి గైర్హాజరు అయినట్లయితే వారి పరోక్షంలో దావా చట్ట ప్రకారం నిర్ణయించబడుతుంది.

ఆధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్ ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు
గంగిశెట్టి ఉమా శంకర్

భూసమస్యల అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్(కృష్ణా) : గ్రామాల్లో సబ్ డివిజన్స్, మ్యుటేషన్స్ వంటి భూసమస్యలపై వస్తున్న అర్జీలను సకాలంలో పరిష్కరించి రెవిన్యూ వ్యవస్థ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూలత కలిగించేలా కృషి చేయాలని కలెక్టర్ డికే బాలాజీ రెవిన్యూ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించి మీకోసం అర్జీలు, నీటి తీరువ పన్ను వసూళ్ళు, ఇసుక సరఫరా తదితర రెవిన్యూ అంశాలపై డివిజనులు, మండలాల వారిగా సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం అర్జీలపై కలెక్టర్ సమీక్షిస్తూ మీకోసంలో వస్తున్న అర్జీలలో రెవెన్యూ కు సంబంధించినవి ఎక్కువగా ఉంటున్నాయని, ముఖ్యంగా భూముల రీ సర్వే సమస్యలు, మ్యుటేషన్స్, సబ్ డివిజన్స్ వంటి భూసమస్యలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. రీ సర్వే జరగని గ్రామాల్లో భూముల సబ్ డివిజన్స్ ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి, వివాదాలు లేని సబ్ డివిజన్ సమస్యలను పరిష్కరిస్తే రాబోయే వివాదాలను నివారించవచ్చునని, ఈ దిశగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సేవలకు సంబంధించిన సమస్యలు, సర్వే సంబంధిత సమస్యలపై వచ్చే పిటిషన్స్ ఆయా సేవల విభాగానికి పంపాలని కలెక్టర్ సూచించారు. ఇసుక రీచ్ లలో జెసిబి, ప్రొక్లైన్ లాంటి యంత్రాలతో తవ్వకాలు జరపరాదని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అనధికార ఇసుక స్టాక్ యార్డ్ లు ఎక్కడా పెట్టకుండా తొలిదశలోనే నియంత్రించాలని, ఇదివరకే ఏమైనా ఉంటే వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం ఆర్డీవోలు బాలసుబ్రమణ్యం, షారోన్, కే. స్వాతి, కలెక్టరేట్ ఏవో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

పదో రోజుకు వ్యాన్ డ్రైవర్ల సమ్మె

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీలో తడి పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్ల సమ్మె బుధవారానికి పదో రోజుకు చేరింది. వ్యాన్ డ్రైవర్లకు మద్దతుగా తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్మికులు వారికి మద్దతు పలికారు. ఈసందర్భంగా పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికుల కుటుంబాలు మూడు నెలల నుంచి జీతాలు లేక వ్యాన్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత నెల 26వ తారీకునే మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌లను కలసి సమస్య విన్నవించినప్పటికీ నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ వర్కర్స్ సిఐటియు అధ్యక్షురాలు సరళ, తాడిగడప మున్సిపాలిటీ వర్కర్స్ సిఐటియు కార్యదర్శి కొండలు, మున్సిపల్ వర్కర్స్ సిఐటియు కోశాధికారి రత్న కరుణ, మున్సిపల్ వర్కర్స్ సిఐటియు నాయకులు విజయ, లక్ష్మి వాన్ డ్రైవర్ల సిఐటియు నాయకులు ఎస్.కె మస్తాన్వలి, ప్రసాదం,. రాజు, ఎం చిన్న, పి నాగరాజు. ఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-కోడూరు : సమాజం పట్ల యువత బాధ్యతా యుతంగా ఉండాలని మెరైన్ సీఐ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పాలకయతిప్ప కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల వాడకం,సైబర్ క్రైంలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలను స్వతంత్ర పురం జిల్లా పరిషత్ హై స్కూల్, శ్రీ కోట రాఘవయ్య విద్యా సంస్థల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే సమాజంలో విలువ పెరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా చదివే చదువుల్లో మంచి ప్రావణ్యతను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు నెమ్మదిగా నడపాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మెరైన్ ఎస్ఐలు జిలాని, ఉజ్వల్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఆల వెంకటరమణ, రైటర్ రెహమాన్ జానీ, అనిల్ కుమార్, జగన్, కరుణతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లద్దె పురుగులపై ఆందోళన వద్దు

ప్రజాశక్తి-ఘంటసాల : మినుము, పొగాకు పంటలను ఆశించిన లద్దె పురుగు పట్ల రైతులు ఆందోళన చెందవద్దని, నివారణ చర్యలు చేపట్టాలని కెవికె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త డా.డి.సుధారాణి పేర్కొన్నారు. బుధవారం ఘంటసాలలో ఆమె మాట్లాడుతూ మెట్ట భూములను సాగు చేసిన మినుము, పొగాకు పంటల్లో లద్దె పురుగు ఆశించినట్లు గమనించామన్నారు. వర్షాలు కురుస్తుండటం, తేమ శాతం అధికంగా ఉండటంతో ఈ పురుగు ఉధృతి కనిపిస్తుందన్నారు. మినుము పైరులో అధిక పోషకాలను ఇచ్చే మినుముతోపాటు వివిధ రకాల పురుగు మందులను మోతాదుకు మించి వాడటం వల్ల కూడా లద్దె పురుగు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ పురుగు వివిధ పంటల్లో ఉధృతి తక్కువగా ఉంటే క్లోరిపైరిఫాస్ 2.5 ఎం.ఎల్ లేదా ఎసిఫేట్ 1 గ్రాము లేదా దయోడా కార్బ్ 1 గ్రాము లీటర్ నీటికి కలపి పిచికారి చేయాలని, ఈ పురుగు అధికంగా ఉంటే స్పైనోశాద్ 0.3 మిలీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లేక క్లోరాంట్రానిల్ ప్రోల్ 0.8 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మరియు ఐదు కిలోల తవుడు, అరకిలో బెల్లం, 500 గ్రాముల వంఎల్ క్లోరి పైరిఫాస్ 500 మి.లీ సరిపడ నీటిలో కలిపి చిన్న చిన్న ఉండలు చేసి సాయంత్రం సమయాల్లో పొలాల్లో వెదజల్లాలని సూచించారు.

ప్రణాళికలతో ఉన్నత శిఖరాలు చేరొచ్చు

ప్రజాశక్తి-చల్లపల్లి : సమయాన్ని ప్రణాళికతో వినియోగించుకుంటూ కఠోర శ్రమతో పురోగమించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.బాలలత సూచించారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో విజయ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ - లక్ష్యాల సాధన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన బాలలత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలు ఆలోచనలతో మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. చిన్ననాడు టీకా వికటించి రెండు కాళ్ళు కోల్పోయినప్పటికీ తాను ఉన్నత స్థాయికి ఎదిగిన తీరు వివరించి స్ఫూర్తి కలిగించారు. సాధారణ స్థితి నుంచి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదిగిన వారి జీవిత గాథలు వివరించి వారి నుంచి స్ఫూర్తి పొందాలన్నారు.మొబైల్ ఫోన్ విద్యా అనుబంధ అంశాలు, లక్ష్య సాధనకు దోహదం చేసే విషయాలు తెలుసుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ శివప్రసాద్, సీఐ కే.ఈశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.రమేష్ బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం, పాల్గొన్నారు.

మెప్మా బజారు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మహిళలు సొంతగా తయారు చేసిన ఇలాంటి ఉత్పత్తులను ప్రదర్శించి అమ్మకాలు నిర్వహించడానికి కారణం గతంలో చంద్రబాబు పాలనలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలేనన్నారు. ఇలాంటి అమ్మకాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వాసే మురళీ, కొడాలి రామరాజు, ముళ్ళపూడి రమేష్ చౌదరి, నీరుడు సురేష్, ప్రకాష్‌దాసు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వల్లమన్నాడులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని వడ్లమన్నాడు గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్, వెటర్నరీ వీణ పాల్గొ న్నారు. యూరియా ఎక్కువగా వాడటం వల్ల దోమపోటు ఎక్కువగా ఉంటుందని, కావున రైతులు ప్రస్తుతం వరి పంటకు యూరియా వాడనవసరం లేదని పొటాష్ వేయాలని సూచించారు. ప్రస్తుతం వరి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తూ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు స్వామి గ్రామ రైతులు పాల్గొన్నారు

విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-బంటుమిల్లి : ట్రూ అప్ చార్జీలు పేరుతో ప్రభుత్వం మోపిన 8114 కోట్ల రూపాయలు భారాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఎం బంటుమిల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సంపదను దోచిపెట్టే విధంగా పరిపాలన చేస్తుందని దానిలో భాగంగానే ఆదాని స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలు మోపుతోందని అన్నారు. వెంటనే వాటిని విరమించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు వంగల రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరుచూరి ధనశ్రీ, మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ ఘోష్, నాగిశెట్టి కృష్ణ బొడ్డు నాగరాజు, చంద్రశేఖరు గోపి, సిఐటియు నాయకులు కొమ్మలపాటి రవి తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల మధ్య మద్యం షాపు వద్దని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మల్లంపల్లి రోడ్డులోని జగనన్న కాలనీకి వెళ్లే దారిలో మద్యం షాపు ఏర్పాటు చేసేందుకు చేస్తున్న సన్నాహాలను నిలుపుదల చేయాలని కోరుతూ జగనన్న కాలనీతో పాటు పరిసర ప్రాంత మహిళలు ఘంటసాలలోని డిప్యూటీ తహసీల్దార్ బి.కనకదుర్గకు, మొవ్వ ఎక్సైజ్ స్టేషన్లో బుధవారం సాయంత్రం అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డులో మద్యం షాపు ఏర్పాటు చేసే ప్రాంతానికి 100 మీటర్ల లోపు చర్చి, జగనన్న కాలనీ నివాస గృహాలు, ప్రథమ చికిత్స కేంద్రం ఉన్నాయన్నారు. మద్యం షాపు రోడ్డు పక్కనే ఏర్పాటు చేస్తే విద్యార్థులు, మహిళలు మందు బాబుల ఆగడాలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, మా ఇళ్ల మధ్యన మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.కాశిమ్మ, జి.సునీత, ఎం. సుమలత, ఎన్. దేవి, బి. అనురాధ, డి.దుర్గ, నాగమల్లేశ్వరి,జయలక్ష్మీ, కె.బేబీ సరోజిని పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న మహిళలు

అవనిగడ్డలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మర్రిడి బాబ్జీ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్ రావు ,మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్ కోక ఫణి భూషణ్, వెలిసిల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో గాని శాసన మండలిలో గాని ఒక సభ్యుడు లేకపోయినా ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మా ర్రీ డి బాబ్జి, జిల్లా కమిటీ అధ్యక్షులు గొల్లు కృష్ణ తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని గోపికృష్ణ రెసిడెన్సి లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆది రామ్మోహన్రావు, మీర్ రిజ్వాన్ ,కాగిత సుదర్శన్ రావు, ఎన్ బాబురావు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి - గుడివాడ : శాంతి నిమిత్తం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక 31వ వార్డులో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను గుడివాడ జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌తో కలసి యలవర్తి ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, టిడిపి నాయకులు బొంబాయి శ్రీను, మిక్కిలినేని రమేష్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఓటు నమోదు ప్రారంభిస్తున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : ఎంఎల్‌సి ఎన్నికల్లో కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిగా పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ కోరారు. ఓటు నమోదు ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటేశ్వరరావు, ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐటియు జిల్లా కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు జరుగుతుందని ఓటరుగా నమోదు చేసుకునేందుకు 2021 నాటికి గ్రాడ్యుయేషన్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారు అర్హులన్నారు. ఈ ఓటరు నమోదు కేంద్రంలో ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లలో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకునేందుకు రాణిగారితోట జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.కమల, సిఐటియు జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్, ఎం.సోమేశ్వరరావు, విజయవాడ తూర్పు సిటీ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

అంతర్ జిల్లా కబడ్డీ జట్టుకు అభినందనలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలో ఈ నెల 22న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కబడ్డీ టీంకి గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సాధనాల నాగరాజు ఉమ్మడి కృష్ణాజిల్లా కబడ్డీటీమ్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బుధవారం నాగరాజును అభినందించారు. అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు అనంతపురం జిల్లాలో జరుగుతాయని ఉమ్మడి కృష్ణాజిల్లా టీం సెలక్షన్స్‌లో కబడ్డీ టీమ్‌కు 16 మందిలో నాగరాజు ఎంపికవటం అభినందనీయమని హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు, వరప్రసాద్, లలితాంబ తదితరులు పాల్గొన్నారు.

యువ సంగం దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఇబిఎస్‌బి) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం అయిన యువ సంగంలో పాల్గొనడానికి దరఖాస్తుల స్వీకరణ తేదీని పొడిగింపు చేస్తున్నట్టు విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఏ.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు 25 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి, ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్/ఎన్ వైకెఎస్ వాలంటీర్లు, ఉపాధి/ స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు.

ఎనీటైం మద్యం



పోరుకు సిద్ధమవుతున్న మహిళా సంఘాలు

ప్రజాశక్తి - వీరులపాడు :

మండలంలోని ప్రతి గ్రామంలో మద్యం ఎనీటైం దొరుకుతుంది. గతంలో జుజ్జూరు కేంద్రంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉన్న మద్యం దుకాణాలు తొలగించాలని కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగింది. అప్పటి మహిళా ఉద్యమాలు ఫలితంగానే రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న మద్యం షాపులన్నీ గ్రామాలకు దూరంగా పంపించారు. జుజ్జూరు నరసింహారావు పాలెం రంగాపురం చెన్నారావు పాలెం, అల్లూరు పెద్దాపురం గూడెం మాధవరం గ్రామాల్లో మద్యం నిషేధ గ్రామాలుగా ఉన్నాయి. గతంలో నరసింహారావుపాలెం గ్రామంలో మద్యం తాగి గ్రామాల్లోకొస్తే రూ.1500 ఫైన్ విధించారు. మద్యం తాగి మహిళలపై దాడులు చేస్తే గ్రామ బహిష్కరణ కొనసాగించారు. మద్యం గ్రామంలో అమ్మితే గ్రామ బహిష్కరణతో పాటు గ్రామ కమిటీ నిర్ణయంతోని శిక్షణ అమలు చేసేవారు.

2008లో అప్పటి మద్యం వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్న రాష్ట్ర మహిళా నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారు. మద్యం వ్యాపా రస్తులు ఉద్యమాన్ని ఆపాలని అనేక ప్రయత్నాలు చేశారు. వారి ప్రయ త్నాల్ని లెక్క చేయకుండా ఉద్య మాన్ని కొనసాగిం చారు. ఈ ఉద్యమ ఫలితంగానే ఈ ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మద్యం షాపు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మద్యం పాలసీపై మహిళలు ప్రభుత్వంపై విమర్శలు కురిపి స్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పుట్ట గొడు గుల్లా పుట్టు కొస్తున్నాయి.

ఏది ఏమైనా కూటమి ప్రభు త్వం అధికారంలోకి వస్తే మద్యం రేట్లు తగ్గిస్తామని చెప్పి మాట దేవుడికి ఎరుక... షాపు నిర్వాహకులకు మాత్రం కాసులు వర్షం కురుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

వీరులపాడు,

కంచికచర్ల మండల పరిధిలో మొత్తం 7 మద్యం షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందారు. మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి మొత్తం జనాభా 50 వేలకు పైగా ఉన్నారు. కంచికచర్ల మండలంలో 16 గ్రామ పంచాయతీలు, జనాభా 70 వేలకు పైగా ఉన్నారు.

మరోవైపు మద్యం షాపులు ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి గ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసేందుకు పోటీ పడటంతో షాపు నిర్వాహకులకు ఇది కాసుల వర్షం కురిపిస్తుంది. ప్రతి గ్రామంలో రెండు నుంచి ఐదు బెల్ట్ షాపుల ఏర్పాటుకు షాపుల నిర్వాహకులు ఆదేశాలివ్వడంతో గ్రామాల్లో మరింత పోటీ పెరిగింది. దీంతో షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులు నిర్వహించుకునే వారి వద్ద నుండి సంవత్సరానికి లక్ష రూపాయలివ్వాలని ఆదేశాలు జారీ చేశారు. లక్ష చెల్లించకపోతే షాపుకు మద్యం ఇవ్వటం కుదరదని తెగేసి చెప్పడంతో ఇంతకాలం పార్టీ కోసం పని చేస్తే మాకు ఇచ్చే విలువ ఇదేనా అని నాయకులు ప్రశ్నిస్తున్నారు.

ఉత్సాహభరితంగా ఫిడే రేటింగ్ చెస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్ నందు జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు రావడంతో ప్రాంగణమంతా క్రీడాకారులతో కళకళలాడుతుంది. బుధవారం నాలుగు రౌండ్లు ముగిసే నాటికి నాలుగు రౌండ్లు ముగిశాయి. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాస్టర్ కౌత్సవ్ కుండు (2429), తమిళనాడుకు చెందిన దాజు ఎస్ (1872) మధ్య ఆసక్తికరంగా ఆట సాగింది. ఎటఃటకేలకు ఇంటర్నేషనల్ మాస్టర్ కౌత్సవ్ కుండు గెలుపొందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఫిడే మాస్టర్ ఆదిత్య వరుణ్ గంప (2194), జ్ఞానసాయి సంతోష్ (2078), తెలంగాణకు చెందిన ఫిడే మాస్టర్ మట్ట వినయ్ కుమార్ 2159 పాయింట్లతో ముందంజలో కొనసాగుతున్నారు. టోర్నమెంట్ కన్వీనర్ షేక్

ఖాసిం నాలుగు పాయింట్లతో ముందంజలో ఉన్నారు. చీఫ్ ఆర్బిటర్ వసంత్ కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ విత్తనాల కుమార్‌లు పర్యవేక్షించారు.

దళిత క్రైస్తవులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అనాదిగా దళిత క్రైస్తవులను ఎస్‌సి జాబితాల్లో కలపడానికి జరుగుతున్న పోరాటాలను ప్రభుత్వాలన్నీ కమిటీలు, కమిషన్ల పేరుతో నిర్వీర్యం చేస్తున్నాయని, మునుపటిలాగానే ఈ ఉద్యమానికి బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూనే ఉంటుందని రిటైర్డ్ డిజిపి, బిఎస్‌పి రాష్ట్ర కోఆర్డినేటర్ డా పూర్ణచంద్రరావు చెప్పారు. బుధవారం, విజయవాడలో క్రిస్టియన్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తించాలనే డిమాండ్‌పై జరిగిన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో అయన మాట్లాడారు. 'నాడు అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు రేజర్వేషన్ల కల్పన చేశారన్నారు. కానీ, శతాబ్దాలుగా వారికి జరుగుతున్న మంచి ఏమీ లేదన్నారు. అటు మతం అనేక విధాలుగా కులవివక్షకు గురవుతూనే వస్తూ కులమనే ముద్ర నుండి బయటపడలేని వీరికి ప్రభుత్వాలు కూడా రిజర్వేషన్లు కల్పించబోము అంటూ మోసం చేయడం వలన వీరి బతుకులు మరింత దుర్భరంగా మారాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోయే బాలకృష్ణన్ కమిషన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.బాబురావు, రెవ డా దయాపాత్ర, డాక్టర్ తెన్నేటి జయరాజు, కె.శాంతి సాగర్, బిషప్ (ఇండిపెండెంట్), రెవ కరణం తిరుపతిరావు (హైకోర్ట్ అడ్వకేట్), బొక్కా జార్జిముల్లర్ నలుమూలల నుండీ వచ్చిన పాస్టర్లు, మతగురువులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులు

కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తిరువూరు :

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్ 17 బాలురు, బాలికల కబడ్డీ సెలక్షన్‌లో తిరువూరు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఆర్.వెంకట్ నారాయణ తెలిపారు. జగ్గయ్యపేటలో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎం.జోష్, 9వ తరగతి విద్యార్థిని టి.రమ్యను బుధవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్‌తో పాటు కరెస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతి రావు, నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్ర్యమంలో ఉపాధ్యాయులు సునీల్, జి. పద్మావతి పాల్గొన్నారు

నేడు నగరంలో టాటా మోటార్స్ ట్రక్ ఉత్సవ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ ఈనెల, 24న విజయవాడలో దేశ్ కా ట్రక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంస్థ ఇన్చార్జి కె.ఎస్.ప్రసాద్ తెలిపారు. నగరంలోని టాటా మోటార్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రక్కింగ్ కమ్యూనిటీని వారికి పనికొచ్చే సూచనలతో బలోపేతం చేయడానికి రూపొందించ బడిందని తెలిపారు. టాటా మోటార్స్ తాజా శ్రేణి ట్రక్కులు, వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో స్వీయ అనుభవం ఇవన్నీ కూడా లాభదాయకతను పెంపొందించడం, గురించి తెలియ చేస్తారన్నారు. యాజమాన్యం తక్కువ మొత్తం ఖర్చు (టిసిఒ)ని అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

షాప్సీ దీపావళి ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రానున్న దీపావళి పండుగ సందర్భంగా బిగ్ దివాళీ పేరుతో ప్రత్యేక విక్రయాలను ప్రారంభించినట్లు షాప్సీ షోరూమ్ ఇన్‌ఛార్జి కె. సుదర్శన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫ్లిప్‌కార్డు వారి షాప్సీ ఈనెల 29వ తేదీ వరకు దీపాళి పెస్టివల్ ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. నిత్యావసరాలపై ప్రత్యేక ఆఫర్లు వర్తిస్తాయని తెలిపారు. ఇప్పటికే సాదారణ ఫెస్టివల్ ఆఫర్లు అందిస్తున్నామని, వీటితో పాటు అదనపు ప్రయోజనాలు కూడా ఉంటాయన్నారు. వివరాలకు నగరంలోని ఫ్లిప్‌కార్డు షోరూమ్ నందు సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.